'ఆరోగ్య సురక్ష'.. ఓ సువర్ణాధ్యాయం

- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ బ్రోచర్లు విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు

రాయదుర్గం రూరల్: ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే మహోన్నత ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఓ సువర్ణాధ్యాయమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో తహసీల్దార్ మారుతి టీం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులో విప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి ప్రభుత్వ సొమ్ముతో కార్పొరేట్ వైద్యం అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. ఆయన బాటలోనే తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల ఆరోగ్యం పట్ల మరింత ప్రత్యేక శ్రద్ధ కనబరచి ఏకంగా గ్రామాలకే వైద్య బృందాన్ని పంపి, ఏడు రకాల వైద్య పరీక్షలు చేయించి, 170 రకాల మందులు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దీర్ఘ వ్యాధులున్నట్లు గుర్తించిన వారికి మెరుగైన వైద్యం అందించాల్సి వస్తే ప్రభుత్వమే రవాణా ఖర్చులు భరించి ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రెఫర్ చేసి వైద్యం అందిస్తున్న ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యపడిందన్నారు. అనుభవమని ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్న గత టీడీపీ పాలకులకు పేద ప్రజల ఆరోగ్యంపై ఎందుకు ఇలాంటి ఆలోచనలు రాలేదని ప్రశ్నించారు. ప్రజలను తోడేళ్లలా దోచుకునే పార్టీ టీడీపీ అయితే, నిరంతరం ప్రజలకు ఎలా మేలు చేయాలా అనే ఆలోచించే పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. వైద్య పరీక్షల అనంతరం బాధితులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను ఆయన పంపిణీ చేశారు. అలాగే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ను ఆయన పరిశీలించారు. వైద్యశిబిరంలో మొత్తం 228 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 16 మందిని రెఫర్ చేసినట్లు వైద్యులు మాధవ్, మోహన్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, రామానాయక్, ఎంపీడీఓ కొండయ్య, ఏఓ చిక్కణ్ణ, ఈఓపీఆర్డీ రంగనాయకులు, ఎంఈఓ వెంకటరమేష్, వైద్యులు ఓంకారయ్య, ఉదయ్ చంద్ర, మనోజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు వరం

కళ్యాణదుర్గం/కుందుర్పి/రాయదుర్గంటౌన్/బొమ్మనహాళ్/బ్రహ్మసముద్రం/కంబదూరు/శెట్టూరు/కూడేరు/విడపనకల్లు/కణేకల్లు/ వజ్రకరూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఎంతో మేలని జేసీఎస్ కన్వీనర్ ఆంజినేయులు అన్నారు. కళ్యాణదుర్గం మండలంలోని బోయలపల్లిలో గురువారం ఎంపీడీఓ సాలమాన్, డాక్టర్ విజయేంద్ర, నాయకులు మల్లన్న, మల్లికార్జున, నారాయణరెడ్డి, చంద్రమోహన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అలాగే కుందుర్పి మండలంలోని జంబుగుంపల గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, సచివాలయ మండల కన్వీనర్ ఈ.రాము, సర్పంచ్ గంగాధర, వైద్యులు పాల్గొన్నారు. రాయదుర్గం పట్టణంలోని మొలకాల్మూరు రోడ్డు వద్ద నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వలంటీర్లు, వైద్య సిబ్బంది ఇంటింటా పర్యటనను మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి పరిశీలించారు. బొమ్మనహాళ్ మండలంలోని బొల్లనగుడ్డం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులో స్పెషలాఫీసర్ తిప్పేస్వామి, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ గాదిలింగ, ఈఓపీఆర్‌డీ విజయమ్మ, వీఆర్‌ఓ నరసింహమూర్తి, వైద్యాధికారిణి సుల్తానా, పంచాయతీ కార్యదర్శి లోకేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మసముద్రం మండలంలోని గుండిగానిపల్లిలో సర్పంచ్ సుజాతమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డ్వామా పీడీ వేణుగోపాల్, జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లాప్రచార కమిటీ కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ దాసా నాయక్, తహసీల్దార్ బాలకిషన్, ఎంఈఓ ఓబుళపతి డాక్టర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కంబదూరు మండలం ని ఒంటారెడ్డిపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, వైస్ ఎంపీపీ భీమేష్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, డాక్టర్లు అసియా, ప్రవీణ్‌కుమార్, ప్రసన్నకుమార్, తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీఓ సుధాకర్ రాజు, ఎంపీటీసీలు సోమశేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. శెట్టూరు మండలంలోని ఐచ్చేహళ్లిలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నీలమయ్య, జెడ్పీటీసీ మంజునాథ, మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ తిమ్మరాజు, సర్పంచ్ కళావతి, తహసీల్దార్ ఫణికుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, నాయకులు పోస్ట్ రామకృష్ణ, హరినాథ రెడ్డి, ఎంపీటీసీ నరసింహులు పాల్గొన్నారు. అలాగే కూడేరు మండల పరిధిలోని ఇప్పేరులో సర్పంచ్ ఓబులేసు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీపీ నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, మండల స్పెషలాఫీసర్ సత్యనారాయణ, తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ ఎంకేబాషా, వైద్యులు సరిత, లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. విడపనకల్లు మండలకేంద్రంలోని సచివాలయ-2 పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎంపీపీ కరణం పుష్పావతి, సర్పంచు బీవ్లారాణి, పాల్తూరు వైద్యాధికారి సునీత, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సత్యబాబు, ఎంపీటీసీ దాసరి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కణేకల్లు మండలంలోని పెనకలపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్‌నాయక్, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, సర్పంచు రామాంజనేయులు, వైస్ సర్పంచు అనిల్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ గూడెన్న, వైఎస్సార్‌సీపీ నాయకుడు తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వజ్రకరూరు మండలంలోని గూళ్యపాళ్యంలో నిర్వహించిన ఆరో గ్య సురక్ష కార్యక్రమంలో గూళ్యపాళ్యం, కమలపాడు సర్పంచులు లక్ష్మయ్య, తిరకమ్మ, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, మండల ప్రత్యేకాధికారి ఆదిశేషానాయుడు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ చంద్రశేఖర్, వైద్యులు పాల్గొన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఉరవకొండ: జగనన్న సురక్ష కార్యక్రమం ఓ బృహత్తర కార్యక్రమమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆమిద్యాల గ్రామంలో జగనన్న సురక్ష మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును బెస్త, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్లు రమణ, తేజోనాథ్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. విశ్వ మాట్లాడుతూ ఇళ్ల వద్దకే నాణ్యమైన వైద్య సేవలు అందించే ఈ కార్యక్రమం పేదలకు ఆరోగ్య రక్షగా నిలుస్తోందన్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్స అవసరమయ్యే వారికి ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తారన్నారు. ఆమిద్యాల గ్రామ సచివాలయం-2 పరిధిలో దాదాపు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, పెన్న హోబిలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటేష్, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఓబయ్య, నాయకులు మల్లప్ప, ఉదయ్‌రెడ్డి, నాగరాజు, శివ, తహసీల్దార్ హరి ప్రసాద్, ఈఓఆర్‌డీ చంద్రమౌళిలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో పీడీ శ్రీనాథ్

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కళ్యాణదుర్గం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ శ్రీనాథ్ గురువారం మీడియాకు తెలిపారు. 27వ తేదీ అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన తిమ్మరాజు, సాహిత్, చిదానంద, జస్వంత్, అంజుం భాను ఈ నెల 7న మదనపల్లిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వారిని ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాపకులు అభినందించారు.

సబ్సిడీ పప్పుశనగ పంపిణీ



పప్పుశనగ పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారులు, ప్రజా ప్రతినిధులు

విడపనకల్లు: మండలంలోని కరకముక్కలలో సర్పంచు రామాంజనరెడ్డి అధ్యక్షతన ఎంపీపీ కరణం పుష్పావతి, వ్యవసాయాధికారులు కలసి రైతులకు సబ్సిడీ పప్పుశనగ విత్తనంను పంపిణీ చేశారు. ఖరీఫ్‌లో సాగు చేసేందుకు ఆర్‌బీకేలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు పప్పుశనగ విత్తనం అందజేశామని ఏఓ పెన్నయ్య తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లికార్జున, ఉప సర్పంచు పెదమల్ల సునీల్ రెడ్డి, నాయకుడు రాముడు రాముడు రెడ్డి, ఆర్‌బీకే, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు కమ్మూరులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కూడేరు: మండలంలోని కమ్మూరులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి సరిత, ఎంపీడీఓ ఎంకే బాషా, తహసీల్దార్ శేషారెడ్డి గురువారం తెలిపారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

బెంగళూరు వెళ్లి పింఛన్ అందజేత



బెంగళూరులో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సురేష్

కణేకల్లు/బొమ్మనహాళ్: అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు లక్ష్మక్కకు వలంటీర్ సురేష్‌కుమార్ పింఛన్ అందజేశాడు. కణేకల్లుకు చెందిన లక్ష్మీదేవి అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని ఓ ఆసుపత్రికి చికిత్స చేయించుకొని రెండ్రోజుల క్రితం డిశ్చార్జ్ అయి అక్కడే ఉన్న కూతురి ఇంట్లో ఉంటోంది. వలంటీర్ సురేష్ ఆమె ఉన్న చోటికెళ్లి వితంతు పింఛన్ డబ్బులు రూ.2,750 అందజేశాడు. అలాగే బొమ్మనహాళ్ మండలంలోని రామసాగరం గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న హరిత గురువారం కర్ణాటకలోని బళ్లారికి వెళ్లి పింఛన్ అందజేశారు. రామసాగరం గ్రామానికి చెందిన నాగార్జున భబుర్య నేత్ర డయాలసిస్ పేషెంట్. ఆమె బళ్లారిలోని ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుండడంతో వెల్ఫేర్ అసిస్టెంట్ వెళ్లి పింఛన్ సొమ్ము రూ.10,000 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మంత్రి పర్యటన

కంబదూరు: మండలంలోని నాలుగు పంచాయతీల్లో శుక్రవారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజుయాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు రాంపురం, మధ్యాహ్నం 4 గంటలకు నూతిమడుగు, సాయంత్రం 5 గంటలకు కర్తనపర్తి, సాయంత్రం 6 గంటలకు రాళ్ల అనంతపురం పంచాయతీల్లోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో మంత్రి సమావేశం నిర్వహిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

9లోపు ఈ-కేవైసీ చేయించుకోండి

కూడేరు: పంట నమోదు చేసుకున్న ప్రతి రైతూ తప్పకుండా ఈ-కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి విజయకుమార్ గురువారం తెలిపారు. మండల వ్యాప్తంగా 7,453 మంది రైతులు 31,700 ఎకరాలకు సంబంధించి పంటల నమోదు చేసుకున్నారు. అందులో కేవలం 2,596 మంది ఈ-కేవైసీ చేయించుకున్నారని మిగిలిన 4,857 మంది చేయించుకోవాల్సి ఉందన్నారు. వీరంతా ఈ నెల 9లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని లేదంటే ప్రభుత్వ పథకాల లబ్ధిని కోల్పోతారన్నారు.

టీడీపీ నాయకుల ఆందోళనలు సిగ్గుచేటు



మాట్లాడుతున్న పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు

ఉరవకొండ: అవినీతిలో నిండా మునిగిన ప్రతిపక్ష నేత చంద్రబాబు కోసం ఆపార్టీ నేతలు దీక్షలు, ఆందోళనలు చేయడం సిగ్గుచేటని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం స్థానిక పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, కమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోనాథ్, గోవిందు, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా మాట్లాడుతూ ఈనెల 8న అనంతపురంలో చంద్రబాబు అవినీతి గురించి ప్రజలకు వివరించేందుకు ధర్మ సంకల్ప సభ నిర్వహిస్తున్నామన్నారు. సభకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. సభకు ఉరవకొండ నియోజకవర్గం నుంచి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపు మేరకు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు కార్యక్రమంలో పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, కోఆప్షన్ సభ్యుడు సలీం, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



బేలోడులో విలేజ్ హెల్త్ సెంటర్ ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



గోనబావిలో తారురోడ్డుకు భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

గుమ్మఘట్ట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని బేలోడు గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.21.40 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.17.50 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్ భవనాలను బేలోడు, నేత్రపల్లి సర్పంచుల కొట్ల ఉమేష్‌రెడ్డి, వినూత చేతుల మీదుగా విప్ గురువారం ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. విప్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయం, వలంటీర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. భవనాలకు స్థలాన్ని దానం చేసిన పాండురంగారెడ్డిని విప్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతతి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాగప్ప, ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఏడీఏ లక్ష్మానాయక్, వైద్యుడు బాలాజీనాయక్, కాంట్రాక్టర్లు ఆర్టీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, సర్పంచులు అనిల్, రాజేష్, ఎంపీటీసీలు ఈరన్న, మారెక్క, శ్యామలమ్మ, జెడ్పీ మాజీ సభ్యుడు వన్నప్ప, సచివాలయాల కన్వీనర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరిన కల

గోనబావి గ్రామస్తుల కల నేరవేరింది. గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేసిన కాలవ శ్రీనివాసులు ఎదుట రోడ్డు దుస్థితిపై టీడీపీ నాయకులు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదు. గ్రామంలో ఇటీవల నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రోడ్డు నిర్మించాలనిప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు విన్నవించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. గోనబావి క్రాస్ నుంచి గ్రామం వరకూ రూ.95 లక్షల డీఎంఎఫ్ నిధులు, గోనబావి నుంచి రంగసముద్రం వరకూ రూ.2 కోట్ల పీఆర్‌ఆర్ నిధులతో తారురోడ్డు పనులను విప్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్రరెడ్డి,ఎంపీపీ భవాని, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ గోవిందు, మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, ప్రతాప్‌రెడ్డి, పీఆర్ డీఈఈ రాంమోహన్‌రెడ్డి, ఏఈ లక్ష్మీనారాయణ, ప్రాజెక్ట్ ఏఈ రామాంజనేయులు, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, డీలర్ రామాంజినేయులు, ఈరన్న, సాల్మన్‌రాజు, ఎల్లప్ప, ఖాజాహుస్సేన్, సర్పంచ్ అనిల్, పల్లక్కిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, కేఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం

గుమ్మఘట్ట: సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని 75 వీరాపురంలో రూ.2 కోట్ల నిధులతో నిర్మిస్తున్న 33 కేవీ సబ్‌స్టేషన్ పనులను కన్‌స్ట్రక్షన్ ఈఈ మోహన్ నమ్మ,ఏడీ శ్రీనివాసనాయుడు, ఆపరేషన్ ఈఈ శేషాద్రిశేఖర్, కన్‌స్ట్రక్షన్ ఏడీ నరేంద్రలతో కలసి విప్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే కె.పి.దొడ్డి, కలుగోడు, జె.వెంకటంపల్లి, పూలకుంట, 75 వీరాపురం, బీటీపీ లేఅవుట్, అడిగుప్ప లేఅవుట్‌కు విద్యుత్ సమస్య పూర్తిగా తొలగిపోతుందన్నారు. త్వరలో సబ్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, ఏఈ బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు విప్ కాపు జన్మదిన వేడుకలు

రాయదుర్గం: ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో జరుపుకోనున్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, అందరికీ ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. తన జన్మదినం సందర్భంగా పూలమాలలు, బొకేలు, శాలువాలు తీసుకురావద్దని హితవు పలికారు. అందరి అభిమానం, ప్రేమానురాగాలే కానుకలుగా భావిస్తామన్నారు.

పేదలకు భరోసా 'వైఎస్సార్ బీమా'

రాయదుర్గంటౌన్: ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ బీమా పథకం పేదలకు బాసటగా నిలుస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. పట్టణంలోని 1వ వార్డు పార్వతినగర్‌లో రామాంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. అలాగే 3వ వార్డులో ఎరుకుల పద్మ అనారోగ్యంతో మృతి చెందింది. మృతుల కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు తక్షణసాయాన్ని కౌన్సిలర్లతో కలసి గురువారం ఆమె అందజేశారు. బీమా కింద మిగతా రూ.90 వేలు నామినీ ఖాతాకు త్వరలో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు భీమనపల్లి నాగవేణి, పద్మజ, పొరాళ్ల గోవిందరాజులు, కొంతం దేవరాజు, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, భీమనపల్లి దివాకర్, చంచుల సిద్దప్ప, శ్రీరామిరెడ్డి, బషీర్ అహ్మద్, కృష్ణమూర్తి, రామాంజనేయులు, గంగాధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల కేంద్రంలో మాల రామచంద్ర గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది వైఎస్సార్ బీమా కింద తక్షణసాయం రూ.10 వేలు మృతుడి భార్య సులోచనమ్మకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కురుబగిరిబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్త సమాచారం

ఆర్డీటీ దత్తత గ్రామంలో శ్రమదానం

కంబదూరు: మండలంలోని వైసీపల్లిలో ఆర్డీటీ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. వైసీపల్లి గ్రామాన్ని ఆర్డీటీ ఐదేళ్ల పాటు దత్తత తీసుకుంది. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే క్రమంలో గురువారం ఆ సంస్థ సిబ్బంది, కమిటీ మెంబర్లు గ్రామంలోని రోడ్లు, వీధుల్లోని చెత్తా చెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా తయారు చేశారు. అలాగే ప్లాస్టిక్ వస్తువులు వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నయ్య, ఆర్డీటీ ఎస్టీఓలు వన్నూరప్ప, అశ్విని, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

గొర్రెల దొంగలపై చర్యలు తీసుకోండి

ఉరవకొండ: వజ్రకరూరు మండలం కమలపాడు గ్రామ సమీపంలో గత నెల 25న రాత్రి గొర్రెలు దొంగతనం జరిగిందని, జీవాలను కాపలాదారులు వెంకటేష్, సురేష్, రామప్ప దొంగలించారని వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఉరవకొండ రూరల్ శేఖర్‌కు గురువారం తట్రకల్లు గ్రామానికి చెందిన కురుబ తిప్పయ్య, పందికుంట గ్రామానికి చెందిన రంగారాజులు ఫిర్యాదు చేశారు. బాధితులు మాట్లాడుతూ గొర్రెల దొంగతనానికి సంబంధించి వజ్రకరూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. దొంగలకు వజ్రకరూరు టీడీపీ నాయకుడు వెంకటేష్ మరికొందరుకు మద్దతు తెలిపి, వారిని తప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శ్రీకారం

వజ్రకరూరు: మండలంలోని గడేహోతురులో రూ.12 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల నిర్మాణానికి గురువారం శ్రీకారం చుట్టారు. సర్పంచు సురేంద్ర, కాంట్రాక్టర్ శివారెడ్డి పనులను పర్యవేక్షించారు. పనులు ప్రారంభం కావడంతో బీసీ కాలనీ, కురుబ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బాలింత మృతి

గుమ్మఘట్ట: మండలంలోని కోనాపురం గ్రామంలో బాలింత జ్యోతి (29) చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాలు.. గ్రామానికి చెందిన మల్లికార్జునకు జ్యోతితో తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహమైంది. కూలి పనులు చేసుకుని జీవనం చేసేవారు. వారికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం. వారం రోజుల క్రితం మరో మగబిడ్డను జన్మనిచ్చింది. మూడు రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో కుటుంబీకులు రాయదుర్గం ప్రభుత్వాస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించారు. అక్కడి వైద్యులు సూచన మేరకు గురువారం తెల్లవారుజామున అనంతరం జిల్లా సర్వజన ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో జ్యోతి ఆక్సిజన్ లెవల్ తక్కువగా ఉండటంతో పాటు తీవ్ర జ్వరంతో బాధపడుతోందని, వెంటనే చికిత్స ప్రారంభించినా ఫలితం లేక ఆమె మృతి చెందినట్లు సర్వజనాస్పత్రి వైద్యులు తెలిపారు.

కార్గో సేవలపై ఆర్టీసీ డీఎంకు వినతి

రాయదుర్గంటౌన్: ఏపీఎస్ ఆర్టీసీ కార్గో సేవలపై గార్మెంట్స్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాయదుర్గం రెడీమేడ్ గార్మెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డీఎం సురేష్‌కు వనితిపత్రం అందజేశారు. గురువారం అసోసియేషన్ ప్రతినిధులు హనుమంతు, మురళి, మస్తాన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పురుషోత్తం తదితరులు కార్గో సెంటర్‌లో డీఎంతో చర్చించారు. గతంలో మాదిరిగా కార్గో టూపే సర్వీసు పునరుద్ధరించాలని, పెయిడ్ సర్వీసులను రద్దు చేయాలన్నారు. పెయిడ్ సర్వీసులుగా మార్చడం సమంజసం కాని, అధికారులు స్పందించి టూపే అమలు చేయకపోతే గార్మెంట్స్ ఓనర్లు ప్రైవేటు ట్రాన్స్‌పోర్టులను ఆశ్రయిస్తామన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ల మంజూరు

విడపనకల్లు: మండలంలోని డొనేకల్లు, హంచనహాల్ గ్రామ పంచాయతీలకు జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ రెండు మినరల్ వాటర్ ప్లాంట్లు మంజూరు చేశారని జెడ్పీటీసీ హనుమంతు తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో జేసీని కలసి వినతి పత్రం అందజేశారు. డొనేకల్లు, హంచనహాల్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను మంజూరు చేయాలని కోరారు. జేసీ స్పందించి ఒక్కో ప్లాంట్‌కు రూ.10 లక్షల ప్రకారం రూ. 20 లక్షలు ప్రత్యేక గ్రాంటు మంజూరు చేసినట్లు జెడ్పీటీసీ తెలిపారు.

అభివృద్ధి పనులను వేగవంతంచేయండి

వజ్రకరూరు: మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్ ఆదిశేషానాయుడు ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్‌అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇళ్లనిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనపై కూడా దృష్టి పెట్టాలన్నారు. అలాగే సచివాలయాలు, ఆర్‌బీకేలు, నాడు-నేడు పనులు, సీసీ రోడ్లు నిర్మాణం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ విజయలలిత, హౌసింగ్ ఏఈ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

